


# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 20 నవంబర్ 2025 - పేజీలు 10




## మార్చి నాటికి టిట్కో ఇల్లు పూర్తి చేస్తాం

**శాసనసభ్యులు యరపతినేని**

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ నవంబర్ 19 :** పిడుగురాళ్ల పట్టణంలోని 5వ వార్డులోని న్యూ పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ వద్ద ప్రభుత్వం నిర్మిస్తున్న టిడ్కో గృహాలను బుధవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2014- 19టీడీపీ అధికారంలో వున్న సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురజాల నియోజక వర్గం పిడుగురాళ్ల పట్టణంలో 6 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీని నిమిత్తం 33.5 ఎకరాలభూమిని సేకరించడం, అదనంగా మరికొంత భూమిని చూడడం జరిగిందన్నారు. వాటిలో 2832 ఇండ్లను నిర్మించటం జరిగిందన్నారు.నిర్మాణాలు పూర్తికాని గృహాలను త్వరగా పూర్తి చేయవలసిందిగా అధికారులకు సూచించారు. వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. మంచినీటి సరఫరా గురించి మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడటం జరిగిందన్నారు. తిట్కో గృహాలకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో గృహాలను నిర్మించటం పూర్తి చేయటం చేతకాలేదు కానీ, రంగులు మాత్రం వేసుకున్నారన్నారు. ఈ రంగుల పిచ్చి వల్ల మూడు వేల కోట్ల రూపాయలుప్రభుత్వ ధనం వృధా చేయటం జరిగిందన్నారు. ప్రజలు ఒక విశ్వాసంతో ఎన్డీఏ కూటమికి అధికారమిచ్చారని, టిడ్కోగృహ నిర్మాణలను యుద్ధ ప్రాతిపదికన కాంట్రాక్టర్,అధికారులు పూర్తిచేసి ఒక పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


## ఏపీ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్‌లో దేవతి భువన్ ప్రతిభ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** విశాఖపట్టణం లోని గీతం యూనివర్సిటీ లో ఈ నెల 17వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మంగళగిరి కి చెందిన దేవతి రంజిత్ కుమార్, శ్రీ లక్ష్మీ జ్యోష్ణ దంపతుల ద్వితీయ కుమారుడు దేవతి భువన్




పాల్గొని మొదటి బహుమతి సాధించి ప్రతిభ కనబరిచాడు. 11 సంవత్సరాలు వయసు కలిగిన దేవతి భువన్ విజయవాడ సిద్ధార్థ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతూ, ఫన్ టైం క్లబ్ నందు టేబుల్ టెన్నిస్ లో శిక్షణ పొందుతున్నాడు. ఇప్పటికే మహారాష్ట్ర, పూణే, ఢిల్లీ లలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలలో సత్తా చాటి ప్రశంసలు అందుకున్నాడు. తాజాగా విశాఖలో జరిగిన ఛాంపియన్షిప్ లో ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో పలువురు దేవతి భువన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ టేబుల్ టెన్నిస్ విజేత ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దేవతీ భగవన్నారాయణ మనుమడు కావడం విశేషం.

# కబ్జా కోరల్లో.. చినకాకాని చెరువు



- నేటికీ కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు
- రూ.కోట్లు విలువైన భూములు అన్యాక్రాంతం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల అధికారులు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

పర్యావరణం, భూగర్భజలాల పరిరక్షణతో పాటు ప్రజల దాహార్తిని తీర్చేందుకు దూరదృష్టితో మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని లో గత కొన్ని దశాబ్ధాల క్రితం ఏర్పాటు చేసిన ఊర చెరువు ఆక్రమణలతో కుచించుకుపోతోంది. అధికారుల ఉదాసీన వైఖరితో రూ.కోట్లు విలువ చేసే నగరపాలక సంస్థ కు చెందిన చెరువును కొందరు అక్రమార్కులు చెర పట్టారు. చిన కాకాని చెరువు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉండేది. ఆనాటి కాలంలో ప్రజలు పూర్తిగా తాగునీటికి ఈ చెరువుపైనే ఆధారపడేవారు. రక్షిత మంచినీటి పథకం అందుబాటులో వచ్చాక చెరువు వాడకం బాగా తగ్గింది. దీంతో చెరువు స్థలం కాల క్రమేణా ఆక్రమణకు గురైంది.

**కొనసాగుతున్న నిర్మాణాలు**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని చెరువు రోజు రోజుకూ ఆక్రమణలకు గురవుతోంది. సుమారు 92 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు ఇప్పటికే దాదాపూ 80 ఎకరాలకు పైగా ఆక్రమణలకు గురైంది. ఇప్పటికీ మరికొంత మంది నిర్మించుకుంటూనే ఉన్నారు. చెరువు ఆక్రమణకు గురి అయితే భారీ వర్షం సంభవించినప్పుడు చెరువు నీరు నేరుగా గ్రామం పై పడి చినకాకాని మొత్తం మునిగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

వివరాలు 2లో...




## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**

**మంగళగిరి,మేజర్ న్యూస్:** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నతంగా చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మంగళగిరి రూరల్ ఎస్.ఐ చిరుమామిళ్ల వెంకట్ సూచించారు. బుధవారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ జీవితానికి పునాది అని, ఈ వయస్సులో మంచి అలవాట్లను అలవర్చుకోవడం ఎంతో కీలకమన్నారు. చెడు వ్యసనాలు దారి తప్పించే ప్రమాదం ఉందని, విద్యార్థులు డ్రగ్స్, స్మోకింగ్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు స్నేహాలు, తప్పుడు ప్రవర్తన భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని, స్నేహపూర్వక వాతావరణం లో చదువుకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని, అప్పుడే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రామారావు, పీఈటీ కాకుమాను సునీతతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌తో కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట భేటీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావు బుధవారం మంత్రి లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో తన సేవలను గుర్తించి డైరెక్టర్ పదవి అప్పగించినందుకు మంత్రి లోకేష్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో మంత్రి లోకేష్ అప్పగించిన పదవి బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి, నియోజకవర్గంలో కాపుల సంక్షేమానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. విన్నకోట తోపాటు మంత్రి లోకేష్ ను కలిసిన వారిలో మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర ఉన్నారు.

# మహిళలు విజ్ఞానవంతులై అన్ని రంగాల్లో రాణించాలి

## స్త్రీ శక్తి " అంశం పై చర్చ గోష్టిలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి రాజలక్ష్మి

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో బుధవారం మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి కనుమూరి రాజలక్ష్మి, ప్రత్యేక మహిళా కోర్ట్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముట్టినేని శివలీల , రీజినల్ ఇన్స్ట్రక్షన్ ఆఫీసర్ సునీత, గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ చేబ్రోలు నాగరాజ్య లక్ష్మి విచ్చేసినారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారత దేశ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు.

"స్త్రీ శక్తి" అంశం పై చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులకు మెహందీ పోటీలను నిర్వహించారు. రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి రాజ్య లక్ష్మి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, అలాంటి స్త్రీ ఎక్కడైతే గౌరవింపబడతారో ఆ ప్రదేశం, రాష్ట్రం ఆ దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. శివ లీల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి విద్యార్థిని గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సునీత మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని మనం చరిత్రలోకి వెళ్తే ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి అంతరిక్షంలోకి అడుగుపెట్టిన సునీత విలియమ్స్ సరోజినీ నాయుడు ఇందిరాగాంధీ, టి -20 లో గెలిచిన ఉమెన్స్ టీం విజయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు నాగరాజ్య లక్ష్మి మాట్లాడుతూ కుటుంబం సమాజంలో గౌరవ స్థితికి వెళ్లాలంటే ఆ కుటుంబంలోని మహిళలు చైతన్యవంతులై ఉండాలన్నారు.విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ముఖ్య అతిథులు అందర్నీ దుశాలువాతో సత్కరించడం జరిగినది. కార్యదర్శి మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు కందుల ఝాన్సీ లక్ష్మి గ్రంథాలయ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు వెల్దుర్తిలో ప్రజా దర్బార్..!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 2.39 నిమిషాలకు ప్రజా దర్బార్ నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో బుధవారం తెలిపింది. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలానే ప్రజా దర్బార్ లో సమస్యలపై అర్జీలు అందించే కక్షిదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బూత్ స్థాయి అధికారులకు ట్రైనింగ్ ను పరిశీలించిన ఆర్. డి.ఓ.మురళీ



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలం తహసిల్దార్ కార్యాలయం నందు బూత్ స్థాయి అధికారులకు ఎలక్షన్ కు సంబంధించి యస్. ఐ.ఆర్ 2026 గురించి ఇచ్చినటువంటి శిక్షణా కార్యక్రమమునకు రెవిన్యూ డివిజనల్ అధికారి, గురజాల వి.మురళి గారు తనిఖీ చేసియున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్. నాగమల్లేశ్వరరావు, ఉప తహసీల్దార్ , ఎం.కీర్తి సుధా స్రవంతి ,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, సుబ్బారావు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రైవేటీకరణను ఆపింది

## కూటమి ప్రభుత్వమే..!

### విశాఖ ఉక్కు 12 వేల కోట్ల ప్యాకేజీ సాధన.

### రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరో 2600 కోట్లు.

### ఎమ్మెల్యే జూలకంటి..!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో విశాఖ ఉక్కు ప్లాంట్‌ను తుక్కు ధరకే పోస్కోకి అమ్మాలనే కుట్రలు పన్నిన మాజీ సీఎం జగన్, ఆ ఆశయాన్ని నెరవేర్చలేకపోయినా, ప్లాంట్‌ను ప్రమాదంలోకి నెట్టిన విషయాన్ని ప్రజలు మరవలేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని కేంద్రంతోనే అధికార ప్రకటన చేయించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రాన్ని ఒప్పించి 12 వేల కోట్ల భారీ ప్యాకేజీని సాధించడం, ఆ కార్మికుల భవిష్యత్తును కాపాడే కీలక నిర్ణయమని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంగా కూడా 2600 కోట్ల రూపాయల సహాయాన్ని అందించినట్లు తెలిపారు.

## మైనర్లు వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం-

## త్రీ టౌన్ సీఐ సాంబశివరావు

**తెనాలి, మేజర్ న్యూస్:** మైనర్లు వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేస్తామని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు హెచ్చరించారు. చెంచుపేటలోని ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఒకే ద్విచక్ర వాహనంపై నలుగురు, ముగ్గురు ప్రయాణించడం ఆయన గుర్తించారు. ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడాన్ని గుర్తించారు. కళాశాల విద్యార్థులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడుపుతుండడంతో వారి తల్లితండ్రులను పిలిపించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐ సాంబశివరావు మాట్లాడుతూ పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటున్నదన్న సమాచారం మేరకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేకంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని



వెల్లడించారు. మైనార్టీ తీరిన వారు లైసెన్సులు తీసుకోకపోవడంపై ఆయన మండిపడ్డారు. లైసెన్సు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. త్రీ టౌన్ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎస్ఐలు కరీముల్లా, ప్రకాశరావు, సిబ్బంది ఉన్నారు.



## కబ్జా కోరల్లో చినకాకాని చెరువు

( మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం చెరువు 10 ఎకరాల మాత్రమే ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఎకరం రూ. కోట్లు పలుకుతోంది. నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇక్కడ కొత్త కొత్త నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఆక్రమణలు తొలగించి, చెరువును అభివృద్ధి పరచాలని గతంలో అనేక సందర్భాల్లో పోరాటాలు చేసి, అధికారులకు వినతిపత్రాలను సమర్పించినా ఆనాటి పంచాయితీ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు.

**కొనసాగుతున్న నిర్మాణాలు..** ఆక్రమణలు అడ్డుకుంటే ఓట్లు పోతాయనే భయంతో ప్రజాప్రతినిధులు ఎవరికి వారు పట్టించుకోకుండా వదిలేశారనే విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయిన వారిని తొలగించాలంటే పెద్ద సాహసమే చేయాలి. ఇప్పటికే నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులు చెరువు ఆక్రమణదారుల వివరాలను సేకరించారని సమాచారం. ఇప్పటికైనా చెరువు ఆక్రమణలను తొలగించి, కట్టలను పటిష్ట పరచి, నడక దారి, మొక్కల పెంపకం, చుట్టూ రెయిలింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, విద్యాశాఖాల మంత్రి లోకేష్ చెరువులను అభివృద్ధి చేస్తూ వాకింగ్ ట్రాకులు నిర్మిస్తుంటే మరోపక్క కొందరు చెరువులను ఆక్రమించి ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి చెరువు ఆక్రమణలపై చట్టపర చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## 26న జడ్పీ ఆరవ స్థాయి సంఘ సమావేశం

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఆరవ స్థాయి సంఘం సమావేశం ఈ నెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వి.జ్యోతిబాసు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 26వ తేదీ ఉదయం 10:30 నుండి ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఛాంబర్ లో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలు, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కార్పొరేషన్లు., జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గృహ నిర్మాణ సంస్థ తదితర శాఖలకు సంబంధించిన అంశాలను సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

## ఏపీ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### జిల్లా అధ్యక్షులుగా ఏ.వెంకటరెడ్డి, కార్యదర్శిగా కే.గోపీచంద్

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** స్థానిక ఏపీ ఎన్జీజీవో హోమ్ గుంటూరు నందు ఏపీ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్య వర్గ ఎన్నికలు జరిగినవి.ఎన్నికల అధికారిగా బి కృష్ణ కిషోర్ ఏపీ ఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శి, సహాయ ఎన్నికల అధికారిగా కే.విజయబాబు వ్యవహరించినారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ఏ వెంకటరెడ్డి, సహ అధ్యక్షులుగా విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కే. రాజీవ్ , కార్యదర్శిగా కే గోపీచంద్, నిర్వహణ కార్యదర్శిగా భువన్ కుమార్ సంయుక్త కార్యదర్శిగా విజయ్ ప్రసాద్, కోశాధికారిగా రవికిషోర్, మహిళా కార్యదర్శిగా వెంకట సరిత, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సుబ్బలక్ష్మి, శ్రీనివాస్, నవీన్ కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నిక అనంతరం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా ఏపీ ఎన్జీజివో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు పాల్గొని ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, గుంటూరు సిటీ అధ్యక్షులు ఎస్ పి ఎస్ సూరి పాల్గొని ఎన్నికైన అభ్యర్థులను అభినందించినారు.





## దుర్గిలో గ్రంథాలయ వారోత్సవాలను సందర్శించిన ఎంపీడీఓ సుగుణ

**దుర్గి మేజర్ న్యూస్:–** పల్నాడు జిల్లా దుర్గి మండలం కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ప్రత్యేకంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారిణి ఎంపీడీఓ సుగుణ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించే సృజనాత్మక కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండగా, ఎంఫీడీఓ వారిని అభినందించారు.తరువాత ప్రముఖ మహనీయుల చిత్రపటం వద్ద పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. విద్యార్థుల్లో చదువు అలవాటు పెంచుకోవాలని, పుస్తకాలే జ్ఞానానికి నిలయమని ఆమె సూచించారు.గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న పాఠశాల సిబ్బందిని, ప్రత్యేకంగా ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.దుర్గిలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి ఉత్సాహాన్ని రేకెత్తించింది.



## కంపోస్టు యార్డు. యాత్రలు త్వరితగతిన తరలించండి- ఆర్డీ హరికృష్ణ

**తెనాలి, మేజర్ న్యూస్:** కంపోస్టు యార్డులోని వ్యర్థాల గుట్టలను త్వరతగతిన తరలించాలని మున్సిపల్ గుంటూరు రీజనల్ డైరెక్టర్ ఎస్.హరికృష్ణ ఆదేశించారు. తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని కంపోస్టు యార్డును బుధవారం ఆయన పరిశీలించారు. వ్యర్థాల తరలింపుపై ఆరాతీశారు. ఇప్పటికే ఆలస్యమైనందున వ్యర్థాల కొండను త్వరగా కరిగించాలని సూచించారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.. అనంతరం కుక్కల శస్త్ర చికిత్సాలయం, బయోగ్యాస్ ప్లాంట్‌ను పరిశీలించారు. కుక్కల నియంత్రణకు అవసరమైన శస్త్ర చికిత్సలను వేగవంతం చేయాలన్నారు. వర్మికంపోస్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత పూలే కాలనీలోని ఎస్‌టీపీ ప్లాంట్‌ను పరిశీలించారు. మురుగునీటి శుద్ధి యూనిట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ 10ఎంఎల్‌డీ ఎస్‌టీపీ ప్లాంట్‌ను నెల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు. ఎటువంటి కాలుష్యం జరగకుండా మురుగునీటిని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబునల్, పొల్యూషన్ బోర్డు నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు, ఎంఈ పి.శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఈఈ సురేష్, డీఈ శివరామకృష్ణ, ఏఈలు ఫణీ, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మెహందీ పోటీల్లో పాల్గొన్న బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్.** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ వారోత్సవాల్లో భాగంగా బుధవారం దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులు మెహందీ పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం ఎస్ శోభా దేవి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థు నులు చేతులు పైన అందమైన డిజైన్ రూపంలో అలంకరించుకుని అబ్బురపరిచారు. మెహందీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించనున్నట్లు తెలిపారు.



# కూటమి ప్రభుత్వం వైద్యాన్ని, వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన విరమించుకోవాలి

**- నియోజకవర్గ వైకాపా ఇన్ ఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి**

**-మంగళగిరిలో వైకాపా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం వైద్యాన్ని, వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని, లేకుంటే వైఎస్ఆర్సిపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నగరంలోని 15వ వార్డులో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి ఎం డి ఫిరోజ్, పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వైద్యాన్ని వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని దీనికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క అసెంబ్లీలో సుమారు 60 వేల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తే మంగళగిరిలో 80వేల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రబాబు పరిపాలనలో సామాన్యుడు బ్రతికి బట్ట కట్టలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఈ విషయం ప్రజలందరికీ అర్థమయిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. బడుగు బలహీనవర్గాల ప్రజల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ అరెస్టులను చేస్తున్నారన్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు తెగించే ఉన్నారని, కూటమి ప్రభుత్వం పెట్టే కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. అణగారిన వర్గాల ప్రజలను తొక్కాలని చూస్తే వైకాపా తరఫున ఉద్యమాలు చేస్తామన్నారు. పంచాయతీరాజ్ రాష్ట్ర విభాగ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ... వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆరు మెడికల్ కళాశాలలు ప్రారంభించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోతుందనన్నారు. తిరుపతిలో లడ్డు పేరుతో కొన్ని రోజుల డైవర్షన్ పాలిటిక్స్ చేశారని, సనాతన ధర్మం మా లక్ష్యం అంటూ మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హిందూ దేవుళ్ళ విగ్రహాలను నాశనం చేసినా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలను అడ్డం పెట్టుకుని కూటమి నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని, పోలీసులు, అధికారులు కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు దాసరి రాజు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శి ఈ పూరి ఆదాం, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు కలకోటి స్వరూపారాణి, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి, ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, మల్లవరపు సుధారాణి, కల కోటి సునీల్, కలకోట చక్రి, తెనాలి వినయ్, మిట్ట నిర్మల , పెద్దరాజు, భూక్యా శాలిని, గంజి షణ్ముఖ, చిన్న పోతుల దుర్గారావు, ఎండి గోరేబాబు, మున్నంగి వివేకానంద రెడ్డి , అమరా నాగయ్య, నాలి వెంకట కృష్ణ యాదవ్, సంకే సునీత, తమ్మిశెట్టి గౌతమి తదితరులు పాల్గొన్నారు.







## రూ.4,03,132 విలువైన సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతోన్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 4,03,132 లు మంజూరయ్యాయి. ఈ మేరకు మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు...పార్టీ నేతలు బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు.





మంగళగిరి నగరంలోని బాప్టిస్ట్ పేటకు చెందిన బుల్లా రమేష్ బాబుకు రూ. 1,03, 132, తాడేపల్లి 18వ వార్డుకు చెందిన వాడపల్లి రాకేష్ కు రూ. 50వేలు, 19వ వార్డుకు చెందిన పిట్ట శరణ్యకు రూ. 2.50లక్షల ఎల్‌ఓసీ చెక్కులను స్థానిక పార్టీ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి కొదమల సురేష్ బాబు, సీనియర్ నాయకులు పోలుమట్ల ప్రేమ్ కుమార్, మాతంగి రవి కిరణ్, బుద్దా పిచ్చయ్య, బుల్లా ఆనందరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, మురళి, కృష్ణ, బండి సాంబిరెడ్డి, పోతా బత్తిన శ్రీనివాసరావు, షేక్ చాంద్ బాషా, తాడిపోయిన గోపి, చల్లా రంగయ్య, ఆచారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థునులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్** .దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల. లో భాగంగా వివిధ అంశాలలో పోటీలను నిర్వహించుచున్నారు. బుధవారం. గ్రామంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్. జంపాల మురళీకృష్ణ ,బి .లలితానంద ప్రసాద్ ,జంపాల సాంబశివరావు, డి. వెంకటేశ్వరరావు ,గద్దె . రవీంద్ర పాల్గొని విద్యార్థు నులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందన విజేతలకు బహుమతులను ముగింపు సందర్భంగా అందించనున్నట్లు తెలిపారు.



# మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని బాప్టిస్ట్ పేట, నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గల ఇందిరా గాంధీ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ దేశంలోని తొలి మహిళా ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఇందిరాగాంధీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. పేదవాడికి భూమిని పంపిణీ చేయడంతోపాటు దేశ అభివృద్ధిలో భాగంగా ప్రాజెక్టులు ఇండస్ట్రీలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే వచ్చాయని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో భారత దేశాన్ని పరిపాలిస్తున్న తీరును చూసి అనేక ప్రపంచ దేశాల నుండి ప్రశంసలు అందుకున్న ఏకైక మహిళ ప్రధాని అని కొనియాడారు. మూడుసార్లు అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరుతో అభివృద్ధిని నిర్వీర్యం చేస్తూ రూ. 150 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని చెప్పారు, పి.వి నరసింహారావు, మన్మోహన్ సింగ్ మాదిరి దేశాన్ని అభివృద్ధి చేయటంలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ ఓట్ చోరీతో బిజెపి పార్టీ అధికారం చేపడుతుందని విమర్శించారు. 2029లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయటమే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేమిణిశెట్టి హనుమంతరావు, ఎస్.కే. మున్ని, శామ్యేలు, సుభాని, బుల్లా సమర్పణ కుమార్, నెమల కంటి అద్దెమ్మ, గుజ్జర్లపూడి జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ రైట్స్ అడ్వకేసీ సెంటర్‌ను ప్రారంభించిన డాక్టర్ రంజాన్ బాబు




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ నవంబర్ 19 :** పిడుగురాళ్ల లెనిన్ నగర్ నందు ఈరోజు చైల్డ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కళ్లెం సాంబశివరెడ్డి పాల్గొన్న ఈ ప్రాంతంలో డ్రాప్ అవుట్స్ విద్యార్థులు లేకుండా చేయటం ఉద్దేశంతోటి కార్డ్స్ సంస్థ 2005 సంవత్సరం నుండి కృషి చేస్తుంద న్నారు. విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దు తామని డాక్టర్ రంజాన్ బాబు అన్నారు. ఈ సమావేశానికి కార్డ్స్ జాయింట్ డైరెక్టర్ పుష్పలత గారు కార్డ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి. లత, దయామని, కీర్తన, కార్డ్స్ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ ఆర్. అనిత, షేక్ అబ్దుల్ రహీమ్. తదితరులు పాల్గొన్నారు. లేబర్ ఆఫీసర్ సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి, చదువు కి ఎవరూ దూరంగా ఉండకూడదు. చదువు మధ్యలో ఆపేసినటువంటి (మానేసిన) పిల్లలను, చిన్న పిల్లలను పనులలో పెట్టుకున్న వారికి, తల్లిదండ్రులకు అలాగే ఎవరైతే యజమానులు ఉన్నారో వారు శిక్షకు అర్హులు అవుతారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున నెల వారి సరుకులు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు టీడీపీ మస్తాన్ వలి, టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ బాషా, 32వ వార్డు అధ్యక్షులు పఠాన్, ఖాసీం పాల్గొన్నారు. విద్యార్థులకు వారి చేతులు మీదుగా సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

## యస్.టి.యు మండల అధ్యక్షులుగా శ్రీనివాసరావు

**మాచవరం, మేజర్ న్యూస్:** రాష్ట్రోపాధ్యాయ సంఘం, యస్.టి. యు మాచవరం మండల నూతన కౌన్సిల్ సమావేశము 19 న జరిగిన కార్యక్రమానికి పర్యవేక్షణగా అతిథిగా యస్.టి. యు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జోసెఫ్ సుధీర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాచవరం మండల నూతన అధ్యక్షులుగా బుర్రి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కొండ్రగుంట రాంబాబు ఆర్థిక కార్యదర్శిగా సకినాల శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది.ఈ కార్యక్రమానికి హాజరైన యస్.టి. యు, అందరికీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ**
**మార్కెట్ యార్డ్‌లో పీఎంకిసాన్ - అన్నదాత సుఖీభవ**
**రెండవ దఫా నిధులు విడుదల కార్యక్రమం**
**నియోజకవర్గంలోని 13,483 మంది రైతులకు**
**రూ. 8 కోట్ల, 97 లక్షలు జమ**
**పెద్ద ఎత్తున పాల్గొన్న రైతులు,**
**రైతు సంఘ నాయకులు, కూటమి నాయకులు**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఏపీఈడబ్ల్యూఐడిసి చైర్మన్ కుప్పం రాజశేఖర్ పేర్కొన్నారు. రైతులకు పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ రెండవ దఫా నిధులు విడుదల కార్యక్రమం బుధవారం మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్‌లో ఆవరణలో ఘనంగా జరిగింది. పీఎం నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను రైతులు ప్రత్యక్షంగా తిలకించారు. అనంతరం మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని 13,483 మంది రైతులకు మంజూరైన రూ. 8 కోట్ల, 97 లక్షల జంబో చెక్కును రైతులు కూటమి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుప్పం రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 20 వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నేడు కేంద్ర ప్రభుత్వం వాటా రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 5,000 కలిపి మొత్తం రూ. 7,000 లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత ఆగస్టులో మొదటి విడతగా రూ. 7,000 ఇచ్చామని, మిగిలిన రూ. 6,000 త్వరలో మరో విడతలో అందజేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు గాను ఈ ఒక్కరోజే రూ. 3,135 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇది రైతు శ్రేయస్సు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ఉన్న లోపాలను కూటమి ప్రభుత్వం సమూలంగా సరిచేస్తోందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా అని జగన్ హంగామా చేశాడు. కానీ వాస్తవానికి అందిన డబుల్లో ఎక్కువ భాగం కేంద్రం ఇచ్చినదే చెప్పారు. అయిన దాన్ని తన ప్రభుత్వమే పూర్తిగా ఇచ్చినట్టు ప్రచారం చేసి జగన్ రైతులను మోసం చేశాడని ఆరోపించారు. రైతు భరోసా కింద ఏడాదికి ఒకేదఫాలో రూ. 13,500 ఇస్తామని హామి ఇచ్చి 3 దాఫాల్లో కలిపి రూ. 7,500 మాత్రమే చెల్లించారని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలను కూడా తమ ఖాతాల్లో వేసుకున్నారని విమర్శించారు. జగన్ హయంలో ఒక్కో రైతుకు ఏడాదికి రూ. 6 వేలు చొప్పున ఐదేళ్లకు రూ. 30 వేలు నష్టపోయారని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకుని, ఒక్కొక్కరికి తగిన విధంగా న్యాయం చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.

# సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఈనెల 23, 24 వ తేదీల్లో తాడేపల్లిలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరి బస్టాండ్ సెంటర్ లో ఆటో యూనియన్ సమావేశం టి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య లు మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీలలో సిఐటియు జిల్లా మహాసభలు తాడేపల్లిలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం సవరణ చేస్తూ అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు పెంచడం అన్యాయమని అన్నారు. చిన్న చిన్న పొరపాట్లకు భారీ పెనాల్టీలు డ్రైవర్లకు జైలు శిక్షలు లాంటి చట్టాలు తీసుకొచ్చారని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఇన్సూరెన్స్ ప్రీమియం వాహనాల ఫిట్నెస్ ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని దీనివలన ఆటోమేటిక్ ఏ టి ఎస్ ట్రాకులు వల్ల పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని విమర్శించారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకొచ్చిందని ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 21 రద్దు చేస్తానని అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గిస్తాము హామీ ఇచ్చి మరిచిపోయారని విమర్శించారు. వాహనాల కొనుగోలుకి సబ్సిడీతో కూడిన లోన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటినా ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని పరిష్కారం చేయకపోగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మోడల్ తక్కువ వాహనాలకు పది రెట్లు ఫిట్నెస్ ఇతర చార్జీలను పెంచుతూ ఇచ్చిన జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ సంహిత బిఎన్ఎస్ 106 1%ఽ%2 సెక్షన్లు రద్దు చేయాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి బాలాజీ, శ్రీ లక్ష్మీనరసింహా టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షులు నవీన్ కుమార్, ఆటో యూనియన్ నాయకులు ఎన్ జగపతిబాబు, టి వెంకటేష్, కేశవయ్య ,గోపి, నాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ చెక్కుల పంపిణీలో శాసనసభ్యులు యరపతినేని





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ నవంబర్ 19 :** అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకంలో రెండవ విడత చెక్కుల పంపిణీ భాగంగాబుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు యాడ్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ..రూ. 35,670 మందికి 23 కోట్ల 26 లక్షల రూపాయలు ఆర్థిక సాయం జమ అయినట్లు తెలిపారు. గత ఏడాది 35 వేల 595 మందికి 25 కోట్ల రూపాయలు 92 లక్షల రూపాయలు జమైనాయని తెలిపారు. ఒక గురజాలనియోజకవర్గంలోనే సుమారు 50 కోట్ల రూపాయలు సాయం రెండు విడతలలోరైతులకుఅందించినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. వైసీపి ప్రభుత్వ హయాంలో రైతులకువిత్తనాలు సబ్సిడీ ఇవ్వలేదు, ఎరువులు ఇవ్వలేదు, రైతులకు ఏ ఒక్క ప్రభుత్వ పథకం అందలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారు. రైతులకు ఏ పథకాలు ఉన్నాయో తెలియని అనిచ్చిత పరిస్థితి ఉందన్నారు. పకృతి విపత్తుల వల్ల పంట నష్ట పరిహారం జరిగినప్పటికీ నష్టపరిహారము ఎవరికి ఇవ్వలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతాంగ ప్రయోజనాలను తుంగలో తొక్కారన్నారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎన్డీఏ ప్రభుత్వం కాలువల రిపేర్ చేయటం జరిగిందన్నారు. గ్రావెల్ రోడ్ల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గురజాల నియోజకవర్గం లో సీసీఐ ద్వారా మూడు చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కనీసం మద్దతు ధర రూ. 8100 లు. ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కలిపిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో అరాచకం లేదు, అభివృద్ధి మాత్రమే ఉందన్నారు. వైసీపీ ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిందన్నారు. అతనికి ఛాన్స్ అంటూ ఉండకూడదు, భవిష్యత్తులో ఉండబోదు ఇది జగన్ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు కర్షకులకు అందజేయటమే ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు.

### మాజీ ప్రధాని ఇందిరా గాంధీ
# జయంతి వేడుకలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .** దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా శోభాదేవి మాట్లాడుతూ భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధీ 1917 నవంబర్ 19న జన్మించార న్నారు .ఇందిరాగాంధీ ఆక్స్ఫ ఫర్డ్ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో చదివారని అంతర్జాతీయ విద్యాలయాల నుండి డాక్టర్ డిగ్రీలు పొందారన్నారు. 1930లో సహాయ నిరాకరణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీకి సహాయంగా వానర్ సేన ను ఏర్పాటు చేశారన్నారు. 1956 నుండి 66. వరకుఅఖిలభారత యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా , 1959లో అధ్యక్ష పదవిని చేపట్టారున్నారు .19 64 నుండి 66 వరకు సమాచార ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారని ,1966 జనవరి నుండి 1977 వరకు ప్రధానమంత్రి పదవిలో కొనసాగారన్నారు. జీవితంలో ఎన్నో పలు పదవులు విజయాలు పొందిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం ఎంతో ఎంతో విశేషం.గా శోభా దేవి కొని యాడారు. . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గ భవాని ,ప్రసూనాంబ, అరుణ ,ఉమారాణి ,గీతాలక్ష్మి ,శ్రావణి ,శివపార్వతి, శివశంకర్ ,నాగేంద్రమణి ,సునీత ,శ్రీనివాస ,చక్రవర్తి ,సురేష్ విద్యార్థు నులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబానికి అండగా టీడీపీ సభ్యత్వం.!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** ఆపత్కాలంలో కార్యకర్తలకు టీడీపీ రూ.100 సభ్యత్వం అండగా ఉంటుంది మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొదిలవీడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బెల్లంకొండ శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.., పార్టీ సభ్యత్వం ప్రమాదబీమా రూ. 5 లక్షల నగదు చెక్కును భార్య లక్ష్మీదుర్గకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ ఇంటి పెద్దను కొల్పోయి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ ఆర్థిక అండగా నిలబడేందుకు అధినేత చంద్రబాబు, జాతీయ ప్రదాన కార్యదర్శి లోకేష్ సభ్యత్వ బీమా తీసుకొచ్చారని చెప్పారు. కార్యకర్తల సంక్షేమ ధ్యేయంగా టీడీపీ పాటుపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మందలపు రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ సాదనాల ప్రసాద్, సాదనాల వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.

## సంగడిగుంటలో కెనరా బ్యాంకు నూతన శాఖ ప్రారంభం



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరు సంగడిగుంటలో కెనరా బ్యాంకు నూతన శాఖను బుధవారం ప్రారంభించారు. సంగడిగుంట ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి బ్యాంక్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. సంగడి గుంట ప్రజలు కెనరా బ్యాంక్ లో జీరో బాలన్స్ అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చునని, హౌసింగ్ లోన్, వెహికల్ లోను ఇతర బ్యాంకులతో పోల్చుకుంటే కెనరా బ్యాంకులో అతి తక్కువ వడ్డీ రేటుకే లభిస్తుంది. కావున ప్రజలందరూ కెనరా బ్యాంక్ సేవలను వినియోగించవలసిందిగా బ్యాంకు మేనేజర్ తమనం రాజేంద్ర తెలిపారు. సంగడిగుంట లో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డీజీఎం. బి.ఎస్ అనంత పద్మనాభరావు కోరారు. కార్యక్రమానికి గుంటూరు కెనరా బ్యాంకు ఎజిఎం డి రాజకుమార్. పలువురు డిఎం లు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని
# నిర్ణయించుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో ఆరవ రోజు అందమైన రంగవల్లుల పోటీలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎస్ బి ఐ గంగానమ్మపేట బ్రాంచ్ మేనేజర్ కందూరి మాధవీలత పాల్గొన్నారు. విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ చదువుకు ఉన్న విలువను తెలుసుకుంటూ ప్రతి విద్యార్థి చదువుకుని అనుకున్న రంగంలో రాణించేలా కృషి చేయాలి అన్నారు. తనను అందరి ముందు నిలబడి మాట్లాడేలా నిలిపింది చదువేనని ఎంబీఏ చేసి బ్యాంక్ జాబ్ సంపాదించాలనే కల చిన్నప్పటి నుంచి ఉన్నదని ఇష్టంగా చదివి లక్ష్యాన్ని సాధించానని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులు కూడా చిన్నప్పుడే ఒక లక్ష్యం నిర్ణయించుకుని అది సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా దినపత్రిక చదవడం, గ్రంధాలయాలకు వెళ్లడం, మంచి మంచి పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందన్నారు.మరో అతిథి నందులు పేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ చదువుతోపాటు ప్రతి విద్యార్థి ఏదో ఒకటి వారికి ఇష్టమైన రంగంలో రాణించేలా కృషి చేయాలి అన్నారు. సంగీతం నాట్యం చిత్రలేఖనం వంటి కళలు మనలోని సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు. అనంతరం గ్రంథాలయాభివృద్ధి సంఘం కార్యదర్శి సాయి లక్కరాజు, గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత మాట్లాడుతూ ప్రతిరోజు వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆరవ రోజు ముగ్గులు పోటీలలో మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం జరుగుతుందని, గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, చల్లగాలి శ్రీదేవి, విశ్రాంత ఉపాధ్యాయులు సామ్రాజ్యలక్ష్మి, ఈ ఎల్వి అప్పారావు, తన్నీరు శివశంకర్, అలపర్తి వెంకటేశ్వరరావు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా శర్మ జీ పుట్టినరోజు వేడుక



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** శ్రీ లలితా పీఠం వ్యవస్థాపకులు మేళ్ల చెర్వు సుబ్రహ్మణ్య శర్మ (శర్మ జీ) పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చౌడవరం లలితా పీఠం ప్రాంగణంలోని శ్రీ చక్ర దేవాలయంలో శర్మ జీ దంపతులకు భక్తులు ఘన సత్కారం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్రీ చక్ర దేవాలయం ఎక్కడా లేదన్నారు. నిర్మాణం కోసం చాలా ఇబ్బందులు పడ్డాం. పూర్తి చేయడానికి సుమారు 7 సం. పట్టింది. అభివృద్ధి లేకపోవడంతో విశేష పూజలు జరగడం లేదు. ఈ మధ్య దీని అభివృద్ధి కి శ్రీకారం చుట్టాం అన్నారు. శ్రీచక్ర దేవాలయం లో బాలా త్రిపుర సుందరి అమ్మవారికి ప్రతిష్ఠ జరిగింది. లలితా పీఠం కు వచ్చే భక్తులు ప్రతి ఒక్కరు శ్రీచక్ర దర్శనం చేయాలి అని సూచించారు. 30 ఏళ్ల నుంచి భక్తులు లలిత పీఠంకు వస్తున్నట్లు వివరించారు. అనంతరం గజమాలతో శర్మ జీ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు మిరియాల మురళి నాయుడు, బి ఎల్ కే కుమార్, శర్మాజీ భక్తులుప్రసాద్, ఆళ్ల వీరభద్ర రావు విజయ నిర్మల, పిఏ వెంకటాద్రి, ఓబులనాయుడుపాలెం మాజీ సర్పంచులు చింత వీర్లంకమ్మ సుబ్బారావు, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో ..
# మన మంచి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** లాం నందు ఆచార్య రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతులకు అన్నదాత సుఖీభవ - పి.యం కిసాన్ పథకంలో భాగంగా నేడు రెండో విడత కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... రైతుల సంక్షేమాన్ని నిజమేనా అర్థంలో కాపాడే పథకం అన్నదాత సుఖీభవ పియం కిసాన్ తో కలిపి ఈ పథకం ద్వారా రైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది .ఇదే రైతు కుటుంబాలు పెట్టుబడి సాయం, భరోసా ఇచ్చే పథకం. అభివృద్ధికి ప్రాంతీయ బేధం లేదని ,రైతే దైవం అని చాటి చెప్పడానికి దీనిని ఎంచుకున్నారు. అన్నదాతకు డబుల్ ధమాకా- రూ.7 వేల సాయం కూటమి ప్రభుత్వం అందిస్తోంది అన్నారు. రెండో విడతగా 46,85,838 రైతుల ఖాతాల్లో, రూ.3135.01 కోట్లు (కేంద్ర %ు% రాష్ట్ర నిధులు) ప్రభుత్వం జమ చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ 2 వేలు, రాష్ట్ర వాటా రూ .5 వేలు చొప్పున మొత్తం రూ.7వేలు ప్రభుత్వం జమ చేస్తున్నట్లు సూచించారు. రెండో విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.2342.92 కోట్లు,.. కేంద్ర ప్రభుత్వం వాటాగా రూ.792.09 కోట్లు రైతులుకు చెల్లింపులు చేస్తున్నట్లు సూచించారు. ఇది రైతు శ్రేయస్సు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని వివరించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను , %ూ% మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లా%శీ% యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, అధికారులు, అగ్రికల్చర్ జిల్లా అధికారులు, మరియు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, మరియు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకై ఎనలేని కృషి చేసిన
# ఉక్కు మనిషి ఇందిరాగాంధీ

### - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి షేక్ సలీమ్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని, ఆమె సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ షేక్ సలీమ్ కొనియాడారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం తాడేపల్లి ముగ్గురోడ్డు సెంటర్ లో పట్టణ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తాడేపల్లి మండలం వడ్డేశ్వరం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు పటాన్ సుభాని ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీమ్ మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఇందిరా గాంధీ పేద ప్రజలకు అండగా నిలిచిందని, మహిళా సాధికారిత కోసం ఎంతగానో కృషి చేసిందని అన్నారు. ఆమె పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు.నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సాధికారక చైర్మన్ రేమిణిశెట్టి హనుమంతరావు,జిల్లా మహిళ అధ్యక్షురాలు షేక్ మున్ని, దుగ్గిరాల మండల మాజీ ఎంపిటిసి ఎన్ ఆదేమ్మ, ఎస్సిసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లా సమర్పణ కుమార్,బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## – ఎస్సీ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** జాల్లపాలెంలో ఎస్సీ కుటుంబాల పట్ల చీఫ్ విప్ హృదయపూర్వక స్పందన – ఇంటి కూల్చివేత ఘటనపై సహాయం అందజేత. ఎవరూ ఒంటరిగా లేరు. మీ వెంటే నేనున్నాను – బాధితులకు ధైర్యం చెప్పిన జీవీ ఆంజనేయులు ఇల్లులు కూల్చివేతతో కన్నీరుమున్నీరైన కుటుంబాలకు జీవీ అండ – తక్షణ ఆర్థిక సహాయంతో ధైర్యం పునరుద్ధరణ వినుకొండ మండలం, జాల్లపాలెం గ్రామంలో ఇటీవల ఇల్లు కూల్చివేతకు గురై తీవ్రంగా నష్టపోయిన ఎస్సీ కుటుంబాలను ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు స్వయంగా వెళ్లి పరామర్శించారు. గ్రామస్తులు పరిస్థితిని వివరించగా, బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా వీక్షించిన జీవీ వారి మనోభావాలను అర్థం చేసుకుని, తక్షణమే ఆర్థిక సహాయం అందజేశారు.మీ బాధను ప్రభుత్వం అర్థం చేసుకుంటుంది. మీకు న్యాయం జరిగేలా నేను పర్యవేక్షిస్తాను. మీరు ఎదుర్కొన్న పరిస్థితి చాలా బాధాకరం. ప్రభుత్వం ఎప్పుడూ పేదల, బలహీన వర్గాల పక్షానే ఉంటుంది. మీకు జరిగిన అన్యాయంపై తక్షణ చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం, పార్టీ, ప్రజాప్రతినిధులంతా మీ వెంటే ఉంటారు. అని తెలియజేశారు.జీవీ వెంటనే అధికారులకు పునరావాసం, ఆర్థిక సాయం, భద్రతా చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జీవీ పరామర్శ కుటుంబాల్లో ధైర్యాన్ని నింపింది. ఆయన సందర్శనతో గ్రామంలో కొంత ఊరటనకలిగింది. అంతేకాక, బాధితులకు ఇచ్చిన సహాయం తక్షణ ఉపశమనం అందించడంతో పాటు,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జీవీ స్పష్టం చేశారు. గ్రామంలో అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శతాబ్ద ప్రాచీన రావి చెట్టుకు పునర్జీవం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటడానికి, వాటిని సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఇటీవల తుఫాను ధాటికి కూలిపోయిన శతాధిక సంవత్సరాల రావి చెట్టును తిరిగి నాటి సంరక్షించడం జరిగింది. బుధవారం రావి చెట్టుని తిరిగి నాటే ప్రక్రియను కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించి, తగుఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో నాశనమైపోయిన ఈ విలువైన చెట్టును రక్షించాలనే సంకల్పంతో, దానిని పునరుద్ధరించి మళ్లీ నాటి సంరక్షణ చర్యలు చేపట్టామన్నారు. హార్టికల్చర్ అధికారులు, విజ్ఞాన మందిరం సిబ్బందితో కలిసి రావి చెట్టును జాగ్రత్తగా లేపి తిరిగి నాటడం జరిగింది. మిషన్ గ్రీన్ గుంటూరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నగర పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముందుకు రావాలన్నారు. వందల ఏళ్ల నాటి చెట్టును పునరుద్ధరించడం ద్వారా ప్రకృతిని సంరక్షించాలనే నగరపాలక సంస్థ సంకల్పాన్ని ప్రజలకు తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, కార్పొరేటర్ పి.సమత, హార్టికల్చర్ ఏడి శాంతి, విజ్ఞాన మందిరం మేనేజర్ గాంధీ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ నిర్వహణ మెరుగుపడాలి

## – కమిషనర్ పులి శ్రీనివాసులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో ముఖ్యమైన గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పార్క్ లో స్కేటింగ్ రింగ్, టాయ్ ట్రైన్ వినియోగంలోకి తీసుకురావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ గాంధీ పార్క్ ని, స్తంభాల గరువు, తారకరామ నగర్, సుగాలీ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని, మొక్కల ట్రిమ్మింగ్, లాన్ కటింగ్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. మొక్కలకు నీరు సక్రమంగా అందించాలన్నారు. పార్క్ లో మరమత్తుకు గురైన స్కేటింగ్ రింగ్ ని, టాయ్ ట్రైన్ ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులను అలరించేలా చేపల అక్వేరియం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండాలన్నారు. ప్రతి పనిని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సంస్థ ధ్రువీకరించిన అనంతరమే తను నేరుగా పరిశీలించి, బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పారిశుధ్య పనులు మైక్రో ప్యాకెట్స్ వారీగా పిన్ పాయింట్ గా జరగాలన్నారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, హనీఫ్, కార్పొరేటర్ పి.సమత, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధికారులు శ్రద్ధ చూపాలి

## – కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అన్నక్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పనలో జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారికి ఏ ఇబ్బంది లేకుండా లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. ఈగలు, ఇతర క్రిమి కీటాకాలు రాకుండా డిస్ ఇన్ఫెక్షన్ చర్యలను మలేరియా సిబ్బంది చేపట్టాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, సమయ పట్టిక కనిపించేలా బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

# మూర్ఛ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – డాక్టర్ విజయ వెల్లడి

## – లలితా హాస్పిటల్ లో నేషనల్ ఏపీలెప్సి డే నిర్వహణ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నేషనల్ ఎపిలెప్సీ (మూర్ఛవ్యాధి) డే సందర్భంగా, లలితా హాస్పిటల్ ప్రాంగణంలో డా॥ విజయ ఆధ్వర్యంలో బుధవారం మూర్ఛవ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూర్ఛవ్యాధి రకాలు, కారణాలు, ఫస్ట్ ఎయిడ్, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా॥ విజయ మాట్లాడుతూ సాధారణంగా మెదడులో ఉన్న నాడీకణాలు (న్యూరాన్లు) ఒకదానితో ఒకటి ఎలక్ట్రికల్ సిగ్నల్స్ ద్వారా సందేశాలు పంపుతాయి. ఈ ఎలక్ట్రికల్ సిగ్నల్స్ అకస్మాత్తుగా అసాధారణంగా ఎక్కువగానో, నియంత్రణ లేకుండా పెరిగినా మూర్ఛ (సీజర్) వస్తుంది. మూర్ఛవ్యాధి రకాలు – జనరలైజ్డ్ సీజర్లు వలన చేతులు కాళ్ళు కొట్టుకోవటం, నురుగు రావటం, స్పృహ కోల్పవటం, నాలుక కొర్రుకొవటం వంటి లక్షణాలు ఉంటాయి. ఫోకల్ (పాక్షిక) సీజర్లు – మెదడు ఒక భాగంలో ప్రారంభమయ్యే మూర్ఛబీ ఒక కాలు లేదా చేయి కొట్టుకోవటం లేదా మూతి పక్కకి లాగటం వంటివి జరుగుతుంది. అబ్సెన్స్ సీజర్లు కాసేపు స్తబ్దుగా ఉండటం, కాను రెప్పలు కొట్టుకోవటం, చప్పరించటం వంటివి ఉంటాయి. సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డా॥ వీరమ్మ మాట్లాడుతూ మూర్ఛవ్యాధి కారణాలు – పుట్టుక సమయంలో మెదడు గాయాలు / అభివృద్ధి లోపాలు, మెదడు ఇన్ఫెక్షన్లు (మెనింజిటిస్, న్యూరో సిస్టిసర్కోసిస్), తల గాయాలు, పక్షవాతం, బ్రెయిన్ ట్యూమర్లు, వారసత్వ కారణాలు వలన రావచ్చని చెప్పారు. ఇప్పుడు మూర్ఛవ్యాధికి అనేక రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని. ఎమ్మారై ఎపిలెప్సీ ప్రోటోకాల్, ఈ ఈ జి, కొన్ని జన్యు పరీక్షలు వంటివి చేసి అవసరమైన వారికీ జబ్బు దేని మూలాన వస్తుందో నిర్ధారించి దానికి తగిన చికిత్సలు చేయవచ్చని చెప్పారు. డా॥ ఉష కిరణ్ ప్రాథమిక చికిత్స గురించి వివరించారు మూర్ఛ వచ్చినపుడు చుట్టూ గుమికూడకుండా చూడాలి, అతని / ఆమెను పక్కకు తిరిగి పడుకోబెట్టాలి, బిగువైన బట్టలు సడలించాలి, చుట్టుపక్కల ఉన్న పదునైన లేదా ప్రమాదకర వస్తువులు తొలగించాలి, వ్యక్తి నోటిలో ఏవైనా వస్తువులు పెట్టకూడదు, 5 నిమిషాలకుపైగా కొనసాగితే, వరుసగా సీజర్లు వస్తే లేదా స్పృహ రాకపోతే వెంటనే వైద్యసహాయం పొందాలి. డా॥ అజ్మా చికిత్సలు గురించి వివరించారు. మందులు రెగ్యులర్ గా ఎక్కువ సంవత్సరాలు వాడాలి, క్రమం తప్పకుండ వాడితే కంట్రోల్ అయ్యే అవకాశాలు ఎక్కువ. మందులే కాకా కొంతమందికి ఎపిలెప్సీ ఆపరేషన్లు అవసరం పడుతుంది, సర్జరీ వలన చాలా మందికి ఉపశమనం కలిగిస్తున్నదని చెప్పారు. న్యూరో సైకియాట్రిస్టు డా॥ అజయ్ మూర్ఛ వ్యాధి వల్ల ఎదురయ్యే సామాజిక సమస్యలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ సదస్సులో లలితా హాస్పిటల్ వైద్యులు డా॥ విజయ, డా॥ వీరమ్మ, డా॥ ఉష కిరణ్, డా॥ అజ్మా, డా॥ అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు, ఫార్మా సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని వారి సందేహాలను నివృతి చేసుకున్నారు.

# అమరావతికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

## – కత్తెర సురేష్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి అమరావతికి పెట్టుబడుల వరదలు పారిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యువత భవితను దృష్టిలో ఉంచుకుని అందరికీ ఉద్యోగాలు కల్పించాలనే ధ్యేయంతో విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు మంత్రి లోకేష్ కూడా కష్టపడి అనేక కంపెనీలతో మాట్లాడి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించారని చెప్పారు. ఇటువంటి నాయకుల పాలనలో రాష్ట్రం దిని దినాభివృద్ధి చెందుతూ అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. యువత భవిత తో పాటు ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని నిరంతరం కష్టపడుతూ దేశంలోనే రాష్ట్రానికి ప్రత్యేక స్థానాన్ని తెచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఐక్యతతో పనిచేస్తూ అమరావతి రాజధానిని శరవేగంగా నిర్మించి చరిత్రలో నిలిచిపోయే విధంగా చర్యలు చేపట్టారు అన్నారు. గత ప్రభుత్వ హాయంలో రాజధాని ప్రాంతం నిర్వీర్యం అయ్యిందన్నారు. నేడు రాజధాని ప్రాంతంలో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలనిర్మాణం ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల ఏర్పాటు జరుగుతుందన్నారు. దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్షం విమర్శలు చేయడం తగదు అన్నారు. చంద్రబాబును చూసి పాలనను నేర్చుకోవాలని హిత వు పలికారు.

# ఎస్ఎస్ఎన్ కాలేజీలో పటేల్ జయంతి వేడుకలు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ఉన్న ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా హాజరయ్యారు. తొలుత కాలేజీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఐక్యత ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, కలెక్టర్ పలువురు ప్రముఖులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.



# కాకాని శివయ్య సన్నిధిలో
## కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ అధికారులు, అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోఛ్చారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలు, రాహుకేతు పూజలలో మంత్రి పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదములను చిత్ర పటమును అందజేశారు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళి జిల్లా బీసీ సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు పెద్దకాకాని మండల తెలుగు యువత రాము పెదకాకాని తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు రాము తదితరులు కార్మిక శాఖ మంత్రి మర్యాదపూర్వకంగా కలిసి దుశాల్వాతో సత్కరించారు.

# గంగవరంలో వెలుగు సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపులకు శిక్షణ కార్యక్రమం



**గురజాల మేజర్ న్యూస్ :** అందరికి నమస్కారం... ఈరోజు MCLF, BDP, VISION ట్రైనింగ్ లో భాగంగా గ్రామాల్లో ఉన్న పేదరికానీ తొలగించడానికి మన ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజన్ అనే కల ద్వారా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులకు జీవనోపాదులు మెరుగుపరుచుకొని రాబోయే ఐదు సంవత్సరాల్లో అందరూ లక్ష అధికారులు కావాలని డ్రోక్రా గ్రూప్ సభ్యులకు ఒక ప్రణాళికను తయారు చేయుటకు పలనాడు జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ఝాన్సీ రాణి ఏపీడి ఏపీడి రాజ ప్రతాప్ ఆధ్వర్యంలో మూడు రోజులు డ్వాక్రా గ్రూపులకు శిక్షణ కార్యక్రమం జరుగుతున్నది. ఈ రోజు రెండో రోజు లో భాగంగా గంగవరం గ్రామంలోని అందరు డ్వాక్రా గ్రూప్ సభ్యులకు ఎనిమిది అంశాల మీద ప్రణాళిక తయారు చేయుట శిక్షణ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి కడియం భారతి ఏపిఎం కొమ్ము రవి, ఎల్ సి చంద్రయ్య. సీసీ లు శ్రీదేవి వెంకట్ అకౌంటెంట్ శ్రీలత గ్రామాల్లో ఉన్న అందరూ వివో ఏ లు గంగవరం గ్రామం డోక్రా గ్రూపు సభ్యులు పాల్గొనడం జరిగినది. అలాగే గంగవరం గ్రామ నాయకులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# గురజాల గ్రంథాలయంలో 58వ వార్షికోత్సవ వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కాంపిటీషన్ నిర్వహించడం జరిగినది అప్పారావు సార్ గారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో అక్షరా స్కూల్ ఆక్స్ స్పోర్ట్స్ స్కూల్ శివాని స్కూల్ జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల్లో అభివృద్ధికి పునాదులు

- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం
- గత ప్రభుత్వ వైఫల్యాలను అధిగమిస్తున్నాం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**-రూ.27.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రధాన కూడళ్ల నుంచి మారుమూల ప్రాంతాల వరకు అభివృద్ధి పునాదులు వేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నగరంలోని శారదాకాలనీ, శ్రీనగర్ ప్రాంతాల్లో రూ.27.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తొలుత ఆయా ప్రాంతాలకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలకు ఘన స్వాగతం పలికారు. ఎన్నో ఏళ్ల నుంచి కనీసం రోడ్లకు కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేయకుండా 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. ఏ ప్రాంతానికి వెళ్లినా గత ప్రభుత్వపు నిర్లక్ష్యమే కనిపిస్తోందని మండిపడ్డారు. శివారు ప్రాంతాల వైపు గత పాలకులు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఇలాంటి వారు ప్రజా క్షేత్రంలో ఎప్పుడూ ఉండకూడదని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి శకం ఆరంభమైందని తెలిపారు. దీంతోపాటు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కంకణబద్ధులై ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని, దీంతో రానున్న రోజుల్లో ఉద్యోగాల వెల్లువ రాబోతుందని స్పష్టం చేశారు. సీఐఐ సమ్మిట్ ద్వారా సీఆర్డీఏ పరిధిలో 46 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదిరాయని, దీని ద్వారా గుంటూరు ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడనున్నాయని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు 24 గంటలపాటు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చిట్టబత్తిన శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్ ముపవరపు భారతి, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, వంగర ఏడుకొండలు, డివిజన్ అధ్యక్షులు పఠాన్ బాజీ, బొంతల సాయిబాబు, జీవనందన్, సరోజినీ, గాజుల రమేష్, నడికుడి రమణ, రాజు, గిరిబాబు, రాచకొండ లక్ష్మయ్య, రమేష్, మధు.

# రైతు ప్రగతే రాష్ట్ర ప్రగతిగా కూటమి ప్రభుత్వ పాలన
## - చీఫ్ విప్ జీవీ







**వినుకొండ మేజర్ న్యూస్ :** రూ.10లక్షల కోట్ల అప్పుల్లోనూ ఠంఛనుగా పథకాలు - జీవీ ఆంజనేయులు. బొల్లాపల్లిలో సుఖీభవ అన్నదాత- పీఎం కిసాన్ నిధుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జీవీ. వినుకొండ నియోజకవర్గంలో 45,898 మంది రైతులకు రూ.31.04 కోట్లు జమ. రైతు ప్రగతే రాష్ట్ర ప్రగతి అన్న విధానంగానే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతోందని స్పష్టం చేశారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. జగన్ వదిలి పోయిన రూ. 10లక్షల కోట్ల అప్పుల్లోనూ ఆగని సంక్షేమం, ఠంఛనుగా పథకాల నిధుల జమనే అందుకు నిదర్శనమన్నారు. బుధవారం బొల్లాపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధులను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విడుదల చేశారు. సభా వేదిక నుంచి వినుకొండ నియోజకవర్గంలోని 45,898 మంది రైతు కుటుంబాలకు రూ.31.04 కోట్లు విడుదల చేశారు. కేంద్రం ద్వారా పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ నిధులను కలిపి మంజూరైన మొత్తాన్ని భారీ చెక్కు ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలుగుదేశం పాలన ఎప్పుడు ఉన్నా రైతులు సంతోషం, ఆత్మగౌరవంతో ఉన్నారన్నారు. గత వైకాపా ప్రభు త్వంలో అందుకు పూర్తి విరుద్ధంగా రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండవ స్థానంలో నిలవడం సిగ్గుచే టని ఎద్దేవా చేశారు. చివరకు వారు వదిలి పెట్టి పోయిన ధాన్యం బకాయిల్ని కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్రవ్యాప్తంగా 46.84లక్షల మందికి రూ.9,372 కోట్లు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి రైతులంతా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా రన్నారు. నేడు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు ఇస్తుంటే నాడు జగన్ రాష్ట్రవాటా కింద 7,500 మొత్తం రూ.12,500 మాత్రమే ఇచ్చారు గుర్తు చేశారు. వినుకొండ నియోజకవర్గాన్ని ఉద్యానపంటల హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఉద్యాన, కూరగాయల పంటలకు ఎకరాకు పందిళ్లకు రూ. లక్ష వరకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. అలానే 90% రాయితీతో డ్రిప్ పరికరా లు అందిస్తూ రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అంతకు ముందు బొల్లాపల్లిలో సాగు చేసిన మిరప, పొగాకు పంట పొలాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. పంటలుగా ఏమేం వేశారు, ఎలా పండాయో అడి గి తెలుసుకున్నారు. పంట పొలాల్లోనే రైతులతో కలిసి భోజనం చేశారు. అర్హత ఉన్న ఏ రైతుకైనా సాయం అందకపోతే టోల్‌ఫ్రీ నెంబర్ 155251కు ఫోన్ చేయాలని, వెంటనే అధికారులు స్పందిస్తారని చెప్పారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అన్నదాతలు ఆదర్శంగా నిలబడాలని, తలసరి ఆదాయంలో నెంబర్ వన్‌గా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని, దాన్ని నెరవేర్చేందుకు రైతులంతా ముందుకు నడవాలన్నారు. ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు, లాభాలు సాధించాలనే లక్ష్యంతో ముందడుగు వేయాలని రైతులను కోరుతున్నట్లు జీవీ ఆంజనేయులు తెలిపారు.

# పేదలకు అల్పాహారం పంపిణీ చేసిన జన చైతన్య సమితి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** నిరుపేదలకు ఆహారాన్ని అందించడమే జన చైతన్య సమితి లక్ష్యమని ఆహారం మిగిలి ఉంటే మాకు సమాచారం ఇవ్వండని జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు అన్నారు. మండలంలోని 75 త్యాళూరు గ్రామంలోని సంచార జాతులైన బుడగ జంగాల కు ఆకలి విలువ తెలుసుకో ఆహారాన్ని భద్రపరచుకో అంటూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా పెదకూరపాడుకు చెందిన మెడికల్ షాప్ నిర్వాహకులు యామ నరేంద్ర గృహంలో జరిగిన శుభకార్యంలో మిగిలిన అల్పాహారం (రవ్వ కేసరి, ఇడ్లీ, గార, ఉప్మా, గుగ్గిళ్ళు, బొండాలను) బుడగ జంగాలకు మంగళవారం పంపిణీ చేశారు.ప్రపంచంలో అనేక దేశాల లో ఆకలి రాజ్యమేలుతుందని ఆకలితో అలమటిస్తూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశంలో మానవతావాదులు, దాతృత్యం కలిగిన వారు అనేకమంది పేదల ఆకలి తీర్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఆకలి విలువ తెలుసుకొని అన్నములేని నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరు సాంబశివరావు, బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు, గోగులపాటి దాసు,సయ్యద్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో రుణ వితరణ కార్యక్రమం

## నరసరావుపేటలో చెక్కులను అందుకున్న 5555 మంది లబ్ధిదారులు








**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** స్థానిక భువనచంద్ర టౌన్ హాలులో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు,శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్బీఐ డీజీఎం సురేష్ ప్రభు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమంలో 5555 మంది లబ్ధిదారులకు 118 కోట్ల రూపాయలు రుణ సహాయం అందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఆలోచన మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయని, ప్రజలకు రాష్ట్ర పథకాలు, కేంద్ర పథకాలు, సబ్సిడీ రుణాలు పై అవగాహన చేపట్టి బ్యాంకుల నుండి నాలు అందించడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఇంటికి రుణ సదుపాయాలు అందించి వారు సొంత వ్యాపారాలను అభివృద్ధి పరచుకొనుటకు మంచి సదావకాశం అని అన్నారు. ప్రతి ఒక్కరికి బ్యాంకు నుంచి వేగవంతంగా రుణం అందించటమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిడిపి అభివృద్ధి చెందేలా ఉండాలని చెబుతుంటారని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈరోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 118 కోట్ల రూపాయల రుణం అందించటం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలందరూ ఆర్థికంగా బాగుండాలి అని, వ్యాపారంలో మహిళలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను పొందాలని ఉద్దేశంతో అధికారులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఎలాంటి వ్యక్తిగత షూరిటీ లేకుండా బ్యాంకులో రుణాలు తీసుకొని వారి అభివృద్ధికి ఉపయోగించుకునే విధంగా తోడ్పాటు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళలందరూ వారి స్వశక్తి పై వ్యాపారాలు అభివృద్ధి పరుచుకునేలాగా బ్యాంకులో రుణాలు తీసుకొని సద్వినియోగపరుచుకోవాలని అన్నా. ప్రభుత్వం కల్పించే సబ్సిడీలను బ్యాంకు వారు అందించే రుణాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకర్ల సమావేశాలు ఏర్పాటు చేయగా రుణాల కోసం ప్రజలు మీ దగ్గరికి రావడం మామూలేనని, ప్రజల దగ్గరికి మీరు వెళ్లి అర్హులైన వారికి రుణ సహాయాన్ని అందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సమక్షంలో బ్యాంకులను కోరడం జరిగిందని అన్నారు. వెంటనే జిల్లాలోని నియోజకవర్గస్థాయిలో రుణ వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం కార్యక్రమంలో అర్హులైన వారికి రుణాలు అందించడం జరుగుతుంది అన్నారు. దీనివలన ప్రజలకు బ్యాంకుతో సంబంధాలు పెరుగుతాయని, చాలామంది బ్యాంకులో మనకి పని కాదు అనుకునే వారికి కూడా బ్యాంకు దగ్గర అవకాశం ఉందని రుణ సహాయం అందుతుందని తెలుసుకునేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులకు అభినందనలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు కూడా రుణాలను అందిపుచ్చుకోవాలని నిర్ణయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతి ఇంట్లో వ్యాపారవేత్త అవ్వాలని చెబుతున్నారని, ముఖ్యంగా మహిళలు అందరు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంకు వారు వివిధ రకాల లోన్లు కోసం ప్రత్యేకమైన స్టాల్స్ ని కూడా ఏర్పాటు చేశారు. అనంతరం ఋణ వితరణ కార్యక్రమంలో పాల్గొని లబ్ధి దారులకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్బీఐ డీజీఎం సురేష్ ప్రభు, రీజనల్ మేనేజర్ పి.రవికుమార్, మక్కెన మల్లికార్జునరావు, జనసేనపార్టీ నాయకులు జిలాని, కపిలవాయి విజయ్ కుమార్, డి ఆర్డీఏ అధికారులు, బ్యాంకు అధికారులు చెక్కులు పంపిణీ చేశారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు.పెదకూరపాడు మండలంలోని గారపాడు గ్రామంలో బుధవారం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా రెండో విడత రైతులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి ఉపన్యాసాలను రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రవీణ్ వీక్షించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో 41 వేల మంది రైతులకు 27 కోట్ల మూడు లక్షల రూపాయలను రైతులు ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందన్నారు. మీకు సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు. పిల్లల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు కోసం మరో రెండు పర్యాయాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అప్పుడే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు వెన్నా సాంబశివరెడ్డి,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, సత్తనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ పెనుమత్స రామారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్, మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,మాజీ అధ్యక్షులు అర్తి మళ్ళ రమేష్, 75 తాళ్లూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, జిల్లా నాయకులు కన్నెదార వసంతరావు,షేక్ ముంతాజ్, మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పెనుముచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పత్తి పంటను రైతులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా కూలీలతో కూడా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడారు.

## బాలల హక్కులు కాపాడుదాం





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** బాలల వారోత్సవాల్లో భాగంగా బుధవారం గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1989 లో బాలలకు ఐక్యరాజ్యసమితి ముఖ్యమైన హక్కులు కల్పించింది. వాటిలో 54 ఆర్టికల్స్ ను మూడు భాగాలు గా విభజించింది. అన్ని కలిపి నాలుగు ముఖ్యమైన హక్కులు ఇచ్చింది. అందులో జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు, అభివృద్ధిహక్కు, భాగస్వామ్యం హక్కు అన్నారు. సిస్టర్ డియానా మాట్లాడుతూ పిల్లలు హక్కులతో పాటు బాధ్యత కూడా తెలుసుకోవాలన్నారు. మీ జీవితం మీ చేతిలోనే ఉందన్నారు. నూతక్కి దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మికులు ఉన్నట్లయితే మరియు బాల్య వివాహాలు జరిగినట్లయితే పిల్లలు పనిలో ఉన్నట్లయితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా పిల్లలు హక్కులు ఇంట్లో, బడిలో, గ్రౌండ్లో ఉన్నప్పుడే రక్షణ ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం మరియు పిల్లల సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ స్మిత, పవన్, మరియమ్మ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోరుతూ వీఆర్ఏల పోరుబాట

**– నేడు రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ నిరసనలు**

**– సమస్యల పరిష్కరించకపోతే దశల వారి ఉద్యమం**



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సహాయకులు పోరుబాట పట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు షేక్ బందగి సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గురువారం వాస్తవ వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం తహసీల్దార్ కి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా వీఆర్ఏల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు.ఎన్నోసార్లు మంత్రులు,అధికారుల చుట్టూ తిరిగి వినతి పత్రాలు అందజేసిన సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తున్న స్పందన కరువైందన్నారు. రెవిన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాన్ని చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించడం నిర్ణయించిందన్నారు. వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, వీఆర్ఏలకు వీఆర్వో గా ప్రమోషన్లు,అటెండర్ నైట్ వాచ్మెన్ పోస్టులను వీఆర్ఏల చేత 70 శాతం భర్తీ చేయాలని,నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వీఆర్వో,రికార్డ్ అసిస్టెంట్, అటెండర్,నైట్ వాచ్మెన్ పోస్టులను పూర్తిస్థాయిలో వీఆర్ఏల చేత భర్తీ చెయ్యాలని,ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్ కి వెళ్లకూడదని,ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులలో వీఆర్ఏలు డ్యూటీలు చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రమోషన్ వస్తుందని ఎదురుచూస్తున్నారన్నారు. నోటిఫికేషన్ లేకుండా వీఆర్ఏల చేత భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల మీద జరిగే దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయాలని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ పిలుపునిచ్చారు.

## అన్నదాత సుఖీభవ రెండో విడత విడుదల వ్యవసాయ శాఖ అధికారి కె దేవదాసు



**నకరికల్లు మేజర్ న్యూస్:**నకరికల్లు మండల వ్యవసాయ కె దేవదాస్ మాట్లాడుతూ నకరికల్లు మండలంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం 2025-26 రెండో విడత విడుదల లో భాగంగా నకరికల్లు మండలంలో 9924 రైతు కుటుంబాలకు 6.03 కోట్ల రూపాయలు రైతుల యొక్క బ్యాంకు ఖాతాల నందు జమ కానున్నట్లు ఆయన తెలియపరిచారు.

## ఆశ్రయ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో కుట్టు మిషను శిక్షణ

### శిక్షణ పత్రాల అందించిన సంస్థ అధినేత పరంధామయ్య



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**మహిళల ఆర్థికాభివృద్ధి,స్వయం ఉపాధి లక్ష్యంగా ఆశ్రయ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషను శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి అయిన మహిళలకు ట్రస్టు చైర్మన్ దీపాల పరంధామయ్య సర్టిఫికెట్స్ అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ దీపాల పరంధామయ్య మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలి అని,మిగతా వాటికి రోల్ మోడల్ గా ఉండాలి అని అటువంటి వారికి బ్యాంకు ల ద్వారా రూ.50000-100000 లోన్ పొందే అవకాశం ఉంది అని తెలియచేశారు.తమ ట్రస్టు వారు తదుపరి కొత్త బ్యాచ్ ను మరొక పది రోజులలో ప్రారంభిస్తాము అని,ఈ శిక్షణలో జాయిన్ అవ్వాలి అనుకునే వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని,పూర్తి వివరాల కొరకు ట్రస్టు చైర్మన్ దీపాల పరంధామయ్య ని 899879959 నెంబర్ తో సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

## నెహ్రూనికేతన్ వ్యవస్థాపకులు ప్రకాశరావు మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :** నెహ్రూనికేతన్ వ్యవస్థాపకులు డి.వి. ప్రకాశరావు (80) బుధవారం మృతి చెందారు. తెనాలిలోని భిక్షావతి వీధిలోని తన స్వగృహంలో ఆయన కన్నుమూశారు. ఆయన గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు విదేశాలలో ఉండగా, మరో కుమారుడు మురళీకాంత్ వి.దాసరి నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నా రు. ప్రకాశరావు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి 1973 లో తన సతీమణి రంగాలక్ష్మితో కలసి నెహ్రూనికేతన్ విద్యాసంస్థను స్థాపించారు. 52 సంవత్సరాల ఈ సుదీర్ఘ విద్యాపయనంలో విద్యాసంస్థను ప్రాణప్రదంగా భావిస్తూ ఎందరో విద్యార్థులను ఆయన తీర్చిదిద్దారు. ఆయన మరణం పట్ల పలువురు పుర ప్రముఖులు తమ సంతాపం తెలిపారు.

## వివాదాలకు తావు లేకుండా ఈ సర్వే జరగాలి



### స్పెషల్ ఆఫీసర్, గుంటూరు డి డి వి.తోయజాక్షరావు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** గ్రామాలలో జరుగుతున్న రీ సర్వేలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పక్కాగా జరగాలని గుంటూరు డిడి ప్రత్యేక అధికారి వి తోయజాక్షరావు అన్నారు.పల్నాడు జిల్లా సర్వే అధికారిణి విహెచ్ భాను కీర్తి ,సత్తెనపల్లి సర్వే ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర రావు,సత్తెనపల్లి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శివ శ్రీనివాసుల తో కలిసి మండలం పాకాలపాడు గ్రామంలో సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ ని తనిఖీ చేసి సర్వే సిబ్బంది కి సూచనలు చేసి యున్నారు. రైతులతో మాట్లాడి హద్దులు రీ సర్వే సిబ్బంది కి చూపి వారి దస్తావేజులు సిబ్బంది కి అందించవలసినది గా కోరియున్నారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ టి. విజయ్ కుమార్, ఆర్ ఐ బోసు బాబు, వీఆర్వో నాగేశ్వరరావు, రైతులు పాల్గొని యున్నారు.

## వృద్ధురాలు అదృశ్యంపై కేసు నమోదు

**తెనాలి, మేజర్ న్యూస్ :** వృద్ధురాలు అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన 65 ఏళ్ల దేశబోయిన పద్మ కొంతకాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతోంది. ప్రైవేటు వైద్యశాలలో ఆయాగా పని చేస్తున్న ఆమె ఈ నెల 15 రాత్రి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించగా టూ టౌన్ పోలీసులు కేసు బుధవారం రాత్రి నమోదు చేశారు.

## అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాలలో రెండో విడత నిధుల విడుదల



♦ నరసరావుపేట నియోజకవర్గంలో 20,463 మంది రైతుల ఖాతాలో రూ. 13.30 కోట్లు జమ

♦రొంపిచర్ల మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు.

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాలలో 2025-26 సంవత్సరానికి రెండో విడత నిధులు బుధవారం విడుదల చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఎన్‌డీఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోంది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నాము. నరసరావుపేట నియోజకవర్గంలో 20,463 మంది రైతుల ఖాతాల్లో రూ.13.30 కోట్ల రూపాయల నిధులు జమ చేశాము" అని తెలిపారు. ఈ పథకాలు రైతుల ఆర్థిక భద్రతకు ముఖ్యమైనవని, ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండో విడతలో 46,85,838 మంది రైతులకు ప్రతి ఒక్కరికి రూ.7,000 చొప్పున మొత్తం రూ.3,280 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5,000 చొప్పున అందజేస్తున్నారు. ఈ పథకాలు 2025-26 సంవత్సరానికి మొత్తం రూ.20,000 ప్రతి రైతు కుటుంబానికి అందించేలా రూపొందించబడ్డాయి. మొదటి విడత (ఆగస్టు 2)లో కూడా రూ.3,135 కోట్లు విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఈ రెండో విడతకు 1,50,000 మంది రైతులు పాత్రవారులు కావడంతో మొత్తం రూ.105 కోట్ల రూపాయలు జమలు అయ్యాయి. జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు ఈ నిధులతో వ్యవసాయ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. రైతులు తమ ఖాతాల్లో నిధులు జమైనట్టు చెక్ చేసుకోవాలి" అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ "రైతులు మన దేశ ఆక్సిజన్. వారి సంక్షేమం మన ప్రభుత్వ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి, టీడీపీ నాయకులు మొండితోక రామారావు, స్థానిక రైతు సంఘాల నాయకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఎస్‌బీఐ రుణ వితరణ మహోత్సవం

◆ 5,555 మంది లబ్ధిదారులకు రూ.118 కోట్ల రుణాలు

◆ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట మేజర్ న్యూస్:** బీనరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకాంక్ష మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భారీ రుణ వితరణ (Credit Outreach Programme) కార్యక్రమంలో 5,555 మంది లబ్ధిదారులకు గాను మొత్తం రూ.118 కోట్ల రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. స్థానిక భువన చంద్ర టౌన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌బీఐ డీజీఎం సురేష్ ప్రభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం ప్రకారం ప్రజలందరూ ఆర్థికంగా స్వావలంబన పొందాలి. ముఖ్యంగా మహిళలు తమ స్వశక్తిపై వ్యాపారాలు ప్రారంభించి, అభివృద్ధి చెందాలి. ఈ నేపథ్యంలో ఎలాంటి వ్యక్తిగత షూరిటీ లేకుండానే బ్యాంకుల నుంచి సబ్సిడీ రుణాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. నరసరావుపేటలోనే రూ.118 కోట్ల రుణాలు పంపిణీ కావడం ఎంతో ఆనందదాయకం. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా, ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్త ఆలోచన మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఇలాంటి రుణ వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ గతంలో బ్యాంకర్లను సమావేశపరిచి, ప్రజల దగ్గరకు వెళ్లి రుణాలు అందించాలని సూచించాం. ఆ దిశగా ఎమ్మెల్యే అరవింద బాబు అద్భుతంగా సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు" అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ అధికారులు వివిధ రకాల రుణ పథకాలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌బీఐ డీజీఎం సురేష్ ప్రభు, రీజనల్ మేనేజర్ పి. రవికుమార్ తదితరులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. "ప్రతి ఇంటా ఒక వ్యాపారవేత్త" అనే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాన్ని సాకారం చేసేందుకు నరసరావుపేట నియోజకవర్గం మరోమారు ఆదర్శంగా నిలిచింది.

## డాక్టర్ స్వప్న శ్రీనాథ్ కు

### డాక్టర్ కొత్త పరిమాణలక్ష్మి స్మారక అవార్డు



**తెనాలి మేజర్ న్యూస్ :** డాక్టర్ కొత్త పరిమాణలక్ష్మి మెమోరియల్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం బుధవారం రాత్రి తెనాలిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. గుంటూరులోని కోమలి పెర్టిలిటీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ స్వప్న శ్రీనాథ్ కు డాక్టర్ కొత్త రవీంద్రబాబు కుటుంబ సభ్యులు డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ శశి కిరణ్ లు అవార్డును, గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ రాకేష్ సర్టిఫికెట్ బహూకరించారు. కార్యక్రమానికి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కొత్తమాసు శ్యామ్ ప్రసాద్ అధ్యక్షత. అహించారు. డాక్టర్ కొత్త పరిమాణలక్ష్మి జన్మదినం పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ అవార్డును ప్రముఖ వైద్యులకు అందిస్తున్నారు. కార్యక్రమంలో ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు కె రమేష్ బాబు, జెవి సుబ్బారావు, శ్రీనివాసరావు, నరసింహారావు, కె శివరామకృష్ణ, జే విజయలక్ష్మి, టి మస్తానమ్మ, జే సరోజిని, పి సుధారాణి, ఈ మౌనిక, రామలింగేశ్వరరావు, కెవిఎస్ ప్రసాద్, వి సత్యనారాయణ, జే హనుమంతరావు, వాణి కుమారి పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## రికవరీ ఏజెంట్లు నిబంధనలు పాటించాలి

### - సౌత్ డిఎస్పి భానోదయ



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** బ్యాంకు రుణ రికవరీ ఏజెంట్లు మార్గదర్శకాలు పాటించాలని సౌత్ డిఎస్పి భానోదయ తెలిపారు. బ్యాంక్ రికవరీ ఏజెంట్లకు బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. 1) రుణగ్రహీతలను ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 7.00 గంటల వరకు మాత్రమే సంప్రదించవలెను. 2) రుణగ్రహీతలను గౌరవంగా చూసుకోవలెను, మర్యాదగా ప్రవర్తించవలెను. 3) రుణగ్రహీతల పట్ల అభ్యంతకర భాష, బెదిరింపు లేదా వేధింపులను ఉపయోగించరాదు. 4) రుణగ్రహీతల కుటుంబ సభ్యుల లేదా రుణగ్రహీతలను సంప్రదించకుండా వారి ఋణ వివరములను ఇతరులకు తెలుపరాదు. 5) మీరు తీసుకొను చర్యలకు అధికారుల ఉత్తర్వులు కలిగి ఉండాలి. 6) మీ పేరు, బ్యాంకు పేరు తెలియజేయుచూ గుర్తింపు కార్డును కలిగి ఉండాలి. 7) రుణగ్రహీతలను వేధింపులకి గురి చేసినచో వారు సంబంధిత బ్యాంకుకు నివేదించవచ్చు మరియు RBI అంబుడ్స్‌మన్‌కు నివేదించవచ్చు కనుక గమనించగలరు. 8) ప్రస్తుత పరిస్థితులలో రుణగ్రహీతలను కాల్ లాగ్‌లు, రికార్డ్ లు మరియు స్క్రీన్‌షాట్‌లు వినియోగించుచున్నారు. కనుక తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహించవలెను. 9) రుణం గురించి చర్చించడానికి ఏజెంట్లు సహ రుణగ్రహీత లేదా హామీదారుని తప్ప ఇతరులను చేర్చుకోరాదు. 10) ఏజెంట్లు సొంతంగా ఆస్తి జప్తు చేసుకోలేరు. ఆస్తి జప్తుకు కోర్టు ఆదేశం అవసరం.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

**- పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల**

- రాష్ట్రంలో 80 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లు అందించాం
- పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్
- డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం అభివృద్ధి బీ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
- జిల్లాలో రైతులకు రూ.160 కోట్ల లబ్ది
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ లావు ఇతర ప్రజాప్రతినిధులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది. కేంద్ర సహకారంతో ఏటా రైతుల అకౌంట్లలో రూ.20 వేలు జమ చేస్తున్నాం. రూ.10 వేల కోట్లకు పైగా ఈ పథకం కోసం కూటమి ప్రభుత్వం ఏటా ఖర్చు చేస్తోందని పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చెప్పారు. బుధవారం సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అధ్యక్ష వహించారు. మంత్రి తన ప్రసంగంలో... దేశంలో 65 లక్షల పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. వైసీపీ ప్రభుత్వం స్పాంజ్ పింఛన్లు నిలిపేస్తే.. కూటమి ప్రభుత్వం కొత్తగా లక్షకు పైగా మంజూరు చేసిందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబు వెనకడుగు వేయడం లేదన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి పథకాన్ని అమలు చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతీ మండలంలో రైతులకు 3 వ్యవసాయ డ్రోన్లు ఇచ్చి అధునాతన పద్ధతులు అమలు చేస్తున్నాం. ఖర్చు తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. 90 శాతం సబ్సిడీతో రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.16వేల 800 కోట్లు చెల్లించింది. కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. రూ. 270 కోట్లు ఖర్చు పెట్టి ఏపీ ప్రభుత్వం దేశంలో తొలిసారి పొగాకు కొనుగోలు చేసింది. పల్నాడు జిల్లాలో 7 కొత్త సబ్ - స్టేషన్లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. రాష్ట్రంలో రైతులకు నేటికి 80 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశాం. ఒక్క పల్నాడు జిల్లాలో 3 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ట్రూ డౌన్ చేసింది. యూనిట్ కు 13 పైసల చొప్పున విద్యుత్ చార్జీలను కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ చేసింది. ప్రజలకు ప్రభుత్వం చేసే మంచిని అందరికీ వివరించాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్త మీద ఉందని ఆయన అన్నారు.



## డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్ర అభివృద్ధి

**- శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ**



గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగింది శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటి కావాలి అన్నదాతల బతుకులు మారాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.



## పల్నాడు జిల్లాలో రైతులకు రూ.160 కోట్ల లబ్ది



పల్నాడు జిల్లాలో రెండో విడత అన్నదాత సుఖీభవ అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా పల్నాడు జిల్లాకు 2. 40 లక్షల మంది రైతులకు రూ. 160 కోట్ల లబ్ధి జరుగుతుందని కలెక్టర్ కృత్తిక శుక్ల తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏ ఎంసీ యాడ్ చైర్మన్ కోమటినేని శోభారాణి నాయకులు దరువు నాగేశ్వరరావు, లగడపాటి గజానన, పాల్గొన్నారు.

